# రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే..



మేడ్చల్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అశేష జనవాహిని



మేడ్చల్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి

- కాంగ్రెస్‌పై ప్రజలకు నమ్మకం లేదు
- మోడల్ టౌన్‌గా మేడ్చల్‌ను మారుస్తా..
- ఎన్నికల ప్రచారంలో మంత్రి మల్లారెడ్డి



ఘట్‌కేసర్‌లో ఇంటింటికి ప్రచారం చేస్తున్న చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్

మేడ్చల్, నవంబరు 14: వచ్చే ఎన్నికల్లో తనను గెలిపించాలని, మేడ్చల్‌ను మోడల్ టౌన్‌గా మారుస్తానని కార్మిక శాఖా మంత్రి చామకూర, బీఆర్ఎస్ మేడ్చల్ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం మంత్రి మల్లారెడ్డి మేడ్చల్ పట్టణంలోని వివిధ వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగున్నరేండ్ల పాటు ప్రజల్లో ఉండి పని చేశానన్నారు. సీసీ రోడ్లు, కరెంట్, తాగునీరు, పార్కులు, నాలాలు అభివృద్ధి, వైకుంఠధామాలు ఇలా ఎన్నో అభివృద్ధి చేశానని తెలిపారు. సొంత నిధులతో సీసీ రోడ్లు వేయించానని, గుడులు కట్టించానని, కుల సంఘాల భనాలను నిర్మించానని తెలిపారు. మేడ్చల్ భవిష్యత్‌లో ఎంతో అభివృద్ధి చెందనుందన్నారు. ఔటర్ రింగు రోడ్డు, జాతీయ రహదారి ఉందని, ఫ్లైఓవర్‌లు రానున్నాయని తెలిపారు.ఎన్నికల తర్వాత అన్ని రంగాల్లో మేడ్చల్‌ను అభివృద్ధి చేసి, ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. క్రైస్తవుల శ్మశాన వాటికకు 2.20 ఎకరాల భూమి కేటాయించి, కరెంట్ సౌకర్యం కల్పించామని తెలిపారు. మార్వాడీలకు గోశాల నిర్మాణానికి 15 గుంటల స్థలం కేటాయిస్తున్నామని ఆయన చెప్పారు. అన్ని మతాలు, కులాలు, వర్గాలకు సమాన ప్రాధాన్యత నిస్తున్నామని తెలిపారు. సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంతో పాటు సంక్షేమంలో నంబర్ వన్ స్థానంలో నిలిపారన్నారు. ఎక్కడ చూసినా పల్లె, పట్టణాలు పచ్చదనం కళకళలాడుతున్నాయని, సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డంపింగ్‌యార్డు, వైకుంఠధామాలు కన్పిస్తున్నాయని తెలిపారు.ఇంటింటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, హ్యాట్రిక్ సీఎం కేసీఆరే అన్నారు. మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహారెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ పట్టణాన్ని అభివృద్ధి చేయడంలో మంత్రి మల్లారెడ్డి ఎంతో సహకారం అందించారని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరూ కారుకు గుర్తు ఓటేసి, మల్లారెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు.

## రూ.30 లక్షలతో హనుమాన్ గుడి

అన్ని వార్డుల్లో ఆలయానికి డబ్బులు కేటాయిస్తున్నారని, మా వార్డు హనుమాన్ ఆలయానికి నిధులు ఇవ్వాలని బీఆర్ఎస్ 8వ వార్డు అధ్యక్షుడు ఖాసీం కోరారు. వెంటనే మంత్రి వార్డులోని పెద్దలను తీసుకురావాలని సూచించారన్నారు. అందరితో మాట్లాడి రూ.30లక్షల ఇచ్చారని, ఆ నిధులతో వార్డులో పెద్ద హనుమాన్ ఆలయాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. దీంతో వార్డు ప్రజలంతా ఏకపక్షంగా మంత్రి గెలిపించుకోవాలని నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ చీర్ల రమేశ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, నాయకులు మర్రి నర్సింహా రెడ్డి, విష్ణుచారి తదితరులు పాల్గొన్నారు.



పీర్జాదిగూడ 5వ డివిజన్ ఓటర్లకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను అందజేస్తున్న కార్పొరేటర్ బొడిగ స్వాతి కృష్ణగౌడ్, నాయకులు



కీసరలో మంత్రికి మద్దతుగా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు




పీర్జాదిగూడ : మేడిపల్లిలో సదర్ వేడుకల్లో భాగంగా దున్నపోతుల ప్రదర్శనలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి, మేయర్లు,కార్పొరేటర్లు, నాయకులు



బోడుప్పల్ 9వ డివిజన్‌లో ఓటు అభ్యర్థిస్తున్న మేయర్ బుచ్చిరెడ్డి, కార్పొరేటర్ శేఖర్‌రెడ్డిలావణ్య,పాల్గొన్న కార్యకర్తలు.



బోడుప్పల్ 27వ డివిజన్‌లో ఓ వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, పార్టీ కార్యకర్తలు.



ఘట్‌కేసర్ రూరల్: ఎదులాబాద్‌లో చందుపట్ల ధర్మారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు



మేడ్చల్ కలెక్టరేట్: నాగారం మున్సిపాలిటీ 16వ వార్డులో బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, పార్టీ నాయకులు



తిమ్మాయిపల్లిలో మంత్రికి మద్దతుగా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు అమరేందర్‌రెడ్డి



శామీర్‌పేట: మజీద్‌పూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎంపీపీ ఎల్లూభాయిబాబు, సర్పంచ్ సరసం మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు.



శామీర్‌పేట: అలియాబాద్‌లో కూరగాయలు అమ్ముతూ వినూత్న ప్రచారం చేస్తున్న సర్పంచ్ కుమార్‌యాదవ్, మాజీ ఎంపీపీ పల్లె సీతారాములుగౌడ్, మల్లేశ్, పల్లపు నాగేశ్



మేడ్చల్ కలెక్టరేట్: రాంపల్లిలో ప్రచారం చేస్తున్న రైతు సమన్వయ కమిటీ డైరెక్టర్ గండి అంజయ్యగౌడ్, నాయకులు రమేశ్‌గుప్తా, నేతలు



ఘట్‌కేసర్ రూరల్: అవుషాపూర్‌లో హోటల్‌లో ఓట్లు అడుగుతున్న కొండల్ రెడ్డి